జై శ్రీమన్నారాయణ

# ఆచార్య సేవగా - భగవత్, భాగవత సేవ



నిరంతరమూ అచ్యుతుని పాదాలను ఆశ్రయించి, అన్య విషయాలను గడ్డిపరకలుగా తృణీకరించిన పరమ భాగవతోత్తములుల భగవద్రామానుజాచార్యులు. జీవులందరూ భగవంతుని సంతానమే నని, అందరూ భగవంతుని దయను పొందటానికి యోగ్యులేనని సమతా దర్శనాన్ని ఆచరణాత్మకంగా లోకానికి అందించిన దయా సముద్రులు శ్రీరామానుజాచార్యులు.

ఆ మహానుభావుని స్ఫూర్తితో, "మాధవసేవగా సర్వప్రాణి సేవ" లక్ష్యాన్ని స్వీకరించి మన వికాసతరంగిణి సేవలనందిస్తున్నది.

మన ఆచార్యులుల శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారు దైవం యొక్క ఘనతను, ఆచార్యుల వైభవాన్ని లోకంలో ప్రకాశింపచేయడానికై "108 దివ్యదేశాలతో కూడిన సమతామూర్తి శ్రీరామానుజాచార్యుల దివ్య విగ్రహాన్ని స్థాపించారు.

అనితర సాధ్యమైన కార్యమిది. దీనిని సాధించిన మన ఆచార్యుల 69వ తిరునక్షత్ర మహోత్సవాలు 22-10-2025 నుండి 25-10-2025 వరకూ శ్రీరామనగర్‌లో జరుగనున్నాయి.

ఈ తిరునక్షత్రోత్సవాన్ని స్మరించుకొని "ఆచార్యసేవగా-భగవత్, భాగవత సేవ" ను మన వికాసతరంగిణి సంకల్పించింది.

మన వికాసతరంగిణి ఆశయాలలో మొదటిది ఆధ్యాత్మిక పునాదుల ఆధారంగా ధార్మిక జీవనాన్ని సమాజంలో విస్తరింపచేయడం. రెండవది సమాజంలోని వివిధ వర్గాల మధ్య సదవగాహనను కలుగచేయడం.

ఈ రెండు ఆశయాలను మిళితం చేసే సేవా కార్యమే "ఆచార్య సేవగా- భగవత్, భాగవత సేవ".

ఆచార్యులు దయాసముద్రులైతే మరి శిష్యులు ? 'దయా మేఘాలు' కావాలి. భగవంతుని దయను వర్షించే శిష్య మేఘాలుగా మనల్ని మలచుకొనే సదవకాశాన్ని ఈ కార్యం మనకు అందిస్తున్నది.

## ఈ కార్యక్రమం ఎందుకు ?

- అర్చామూర్తిగా భగవంతుడు తన పరిపూర్ణమైన అనుగ్రహాన్ని తన భక్తులకు అందిస్తున్నాడు. అందుకే మన శ్రద్ధను, ఉపాసనను పెంచే కేంద్రాలుగా దేవాలయాలను నిర్మించుకొన్నాము, నిర్మించుకొంటున్నాము.
- ఇష్ట దైవాన్ని అర్చామూర్తిగా ఆరాధించే విధానాన్ని ఆగమశాస్త్రాలు తెలిపాయి. ఆగమ శాస్త్రాలు తెలిసిన అర్చకులు శాస్త్రోక్తంగా ఆలయాలలో ఆరాధనాదులను నిర్వహిస్తున్నారు.
- అయితే మన మన ప్రాంతాలలో సామాన్య ప్రజానీకం పెద్ద పెద్ద ఆలయాలను నిర్మించుకోలేక, శాస్త్రోక్తంగా ఆరాధనలను అందించే అర్చకులను ఏర్పరచుకోలేక చిన్న చిన్న మందిరాలతోనే సరిపుచ్చుకొంటున్నారు.
- ఈ ఆరాధనా మందిరాలలో కొలువైన దైవాన్ని తమకు తోచిన రీతిలో భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తున్నారు. ఎవరో ఒక భక్తుడు భగవంతుని మీద ప్రేమతో ధూప, దీప నైవేద్యాదులు తమకు తెలిసిన మేరకు నిర్వహిస్తున్నాడు. తమ తీరిక సమయాలలో భజనలతో, కోలాటాలతో దైవానికి ప్రీతిని కలిగిస్తున్నారు అక్కడి భక్తులు.
- ఇలాంటి ఆరాధనా మందిరాలు అనేకం ఉన్నాయి. శాస్త్ర విధానం తెలియని కారణంగా అన్యమతస్తులు సాగించే వితండ వాదాలకు సమాధానం చెప్పలేక సతమతమౌతున్నారు.
- ఈ దుస్థితిని తప్పించడానికే "ఆచార్య సేవగా - భగవత్, భాగవత సేవ" కార్యక్రమం.

జై శ్రీమన్నారాయణ

## మనం ఏమి చేయాలి ?

1. తెలుగు రాష్ట్రాలలోని ప్రతి జిల్లాలోనూ ఉన్న వికాసతరంగిణిశాఖల కార్యకర్తలం చిన్న చిన్న బృందాలుగా ఏర్పడదాం.
2. మన పరిధిలో ఉన్న చిన్న చిన్న మందిరాలను సందర్శించి, ఈ లేఖతో జతపరిచిన ఆరాధన మందిర సమాచార పత్రాన్ని స్థానికుల సహకారంతో పూర్తి చేద్దాం.
3. ఆ ఆరాధనా మందిర అర్చకులను, ధర్మకర్తలను సంప్రదించి 'వికాసతరంగిణి' ఆ మందిరంలోని దైవానికి సేవ చేసుకొనేందుకు సమయాన్ని తీసుకొందాం.
4. ఆ సమయానికి మన వికాసతరంగిణి బృందంతో పాటు స్థానిక భక్తులు హాజరయ్యేటట్లు చూద్దాము.
5. ఆ మందిరంలో కొలువైన దైవానికి, అక్కడ అర్చకుడిగా సేవలందిస్తున్న వ్యక్తిద్వారా ధూప దీప నైవేద్యాదులను వికాసతరంగిణి పక్షాన సమర్పిద్దాం.
6. ఈ పూజ సందర్భంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారు అందించిన ప్రార్థనను అందరమూ కలిసి చేద్దాము.
7. పూజ అనంతరం భక్తుల సమక్షంలో శ్రద్ధాసక్తులతో దైవానికి ఆరాధనలను అందిస్తున్న అర్చకుణ్ణి శేషవస్త్రంతో సన్మానిద్దాం.
8. మందిరానికి మన వికాసతరంగిణి పక్షాన జ్ఞాపికగా శ్రీ సీతారామలక్ష్మణ పటాన్ని అందజేద్దాం. (మందిర ధర్మకర్తకు)
9. దైవానికి సమర్పించే ఆరాధనను ఇంకా బాగా నేర్చుకోవడానికి అర్చకులు కోరితే, వారికి ఆరాధన విధానంపై అర్చక శిక్షణను ఇవ్వడానికి వికాసతరంగిణి సిద్ధంగా ఉందని తెలియచేద్దాం.
10. జరిగిన ఈ కార్యక్రమ సమగ్ర నివేదికను, ఫోటోలతో సహా సెంట్రల్ కమిటీకి ఎప్పటికప్పుడు పంపిద్దాం.
11. తేది 22-10-2025 నుండి తేది 20-11-2025 వరకు కార్తీక మాసం 30 రోజుల సమయంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేద్దాం.
12. ప్రతి జిల్లాలోనూ కనీసం 69 మందిరాలలో ఈ విధంగా 'భగవత్ - భాగవత సేవను నిర్వహిద్దాం.

**ఆచార్యుని ముఖ వికాసానికి, రామానుజుల అనుగ్రహానికి పాత్రులమౌదాం.**

**గమనిక :- పెద్ద దేవాలయాలుకానీ, ఆగమశాస్త్రము తెలిసిన అర్చకులు ఉన్న ఆలయాలు ఈ జాబితాలోకి రావు.**

జై శ్రీమన్నారాయణ

ఎం. జగదీశ్వర్ Retd. I.A.S.
అధ్యక్షులు
వికాసతరంగిణి కేంద్రకమిటి

**వికాసతరంగిణి కేంద్రకార్యాలయము**
జీవ ప్రాంగణం, శ్రీరామనగరం, ముచ్చింతల్, పాలమాకుల (పోస్ట్),
శంషాబాద్(మం), రంగారెడ్డి జిల్లా-509325.
vikasatarangini2023@gmail.com
chinnajeeyar.org | vtsbharath.org | statueofequality.org

**మరిన్ని వివరములకు కార్యాలయ ఫోన్ నంబరు 9281079473 ను సంప్రదించగలరు.**

**మాధవ సేవగా - సర్వప్రాణి సేవ**

జై శ్రీమన్నారాయణ

# మన ప్రార్థన

సృష్టి స్థితి లయకారకుడవైన ఓ పరమ దైవమా !
ఇలపై మా ఉనికి సార్థకమగునట్లు మమ్ము దీవించుమా !

పరమ దయామయుడవైన ఓ దైవమా ! నీ దివ్య పాదాల చెంత
మా రక్షణ భారమును విడచి నిశ్చింతగా నిన్ను ఆశ్రయించెడి
స్థిర వివేకమును మాకు అనుగ్రహింపుమా !

సర్వేశ్వరా ! సకల పాప నాశకా ! సదాచార్యుల మార్గదర్శనమున
పయనించి ప్రపత్తి నిష్ఠతో నీ ఘనతను చాటు భక్తులుగ
మమ్ము నిలుపుమా !



పురుషోత్తమా ! పరంధామా ! పుట్టుక మదమును ,
విద్యామదమును, సంపద మదమును వీడి సర్వకాలములయందును
నీ స్మరణ మరువని వారిగా మమ్ము తరింపచేయుమా !

సమస్త లోకములకు తొలి ఉపకారకుడవైన శ్రీధరా !
శ్రీమన్నారాయణా ! నీ గుణ గానముల కీర్తనముతో
మా నాలుకలు సదా నిన్ను కొలుచునట్లు మమ్ము నడిపించుమా !

వాసుదేవా ! వేంకటరమణా ! మా సంకటములను బాపి
మా దోషములను సవరించి, మన్నించి మమ్ము కాచుమా !

లక్ష్మీపతీ ! లోక రక్షకా ! పరమశాంతిని, శ్రేయస్సులను ప్రసాదించి,
ఉపద్రవములు లేకుండా జనులెల్ల సుఖులగునట్లు కరుణించుమా !

మాధవా ! మధు సూదనా ! నిరతము నీ దివ్య నామ సంకీర్తనముతో
నడయాడు నీదు భక్తుల జతను కూర్చి సామరస్యముతో
మమ్ము నిలిపి ముక్తి ఫలమును మా కొసగుమా !



జై శ్రీమన్నారాయణ

# వికాసతరంగిణి ఆధ్వర్యంలో



## ఆరాధనా మందిర సమాచార పత్రము

1. ఆరాధన మందిరం పేరు :..........................................

2. ఆరాధనమందిరం ఉన్న స్థలము :..........................................

   గ్రామము :.................... మండలము :.................... జిల్లా:....................

   రాష్ట్రము :....................పిన్ కోడ్ : ....................

3. మందిరంలో జరిగే నిత్య కార్యక్రమములు :..........................................

4. మందిరంలో జరిగే విశేష కార్యక్రమములు : ..........................................

5. అర్చకుని పేరు :.................................... వయస్సు :..........

   విద్యార్హత : .................... ఫోన్ నంబర్ :....................

   ఇతర వృత్తి :..........................................

   అర్చన శిక్షణ పొంది ఉన్నారా : అవును/ లేదు

   శిక్షణ పొందితే వివరాలు :..........................................

   అర్చక శిక్షణను పొందాలనుకుంటున్నారా : అవును/ కాదు

   శిక్షణ కోసం ఎన్ని రోజులు కేటాయించగలరు ? : ....................

6. ధర్మకర్త(ల) వివరములు :

   i) పేరు : .................................... వయస్సు : ..........

   విద్యార్హత : ....................ఫోన్ నంబర్ :....................

   ii) పేరు :....................................వయస్సు :..........

   విద్యార్హత : .................... ఫోన్ నంబర్ :....................

7. భజన బృందము / కోలాట బృందం ఉన్నదా ? :

   1.నిర్వాహకుని పేరు:.................... ఫోన్:....................

   2.నిర్వాహకుని పేరు:.................... ఫోన్:....................

   8. మందిర చరిత్ర : ..........................................

   9. పత్రము పూర్తిచేసిన కార్యకర్త పేరు : ....................

   చిరునామా : .................... ఫోన్ :....................

తేది : ....................

స్థలము: ....................

జీవా ప్రాంగణం, శ్రీరామనగరం, ముచ్చింతల్, పాలమాకుల (పోస్ట్),
శంషాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా -509325. Ph : 9281079473, Email : vikasatarangini2023@gmail.com